కర్నూలు | నంద్యాల
వార్త
13 ఫిబ్రవరి , 2024 మంగళవారం పేజీలు 4

# టిడిపిలో చేరిన వారికి అందుబాటులో ఉంటూ అండగా ఉంటాం

**- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తమను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరిన కార్యకర్తలకు అన్నివేళల అందుబాటులో ఉండి అండగా ఉంటామని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని పడకండ్లకు చెందిన మనోహార్, బ్రహ్మనందరెడ్డి, రవి మోహన్‌రెడ్డిలతో పాటు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి భూమా అఖీలప్రియ భార్గవ్‌రాం, భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నమ్మి టిడిపిలో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో పడకండ్ల టిడిపి నాయకులు నెట్ల బాల పుల్లారెడ్డి, మద్దిలేటి, మాజీ కౌన్సిలర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కర్నూలు నగర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం అవ్వాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని శంకరాస్ డిగ్రీ కళాశాలలో కర్నూలు యువగళం పేరుతో యువతీ యువకులతో ఆయన ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎన్నికల సంవత్సరంలో యువత తీసుకునే నిర్ణయాలు ఎంతో కీలకమన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉన్న సమయంలో తీసుకున్న ఎన్నో మంచి విధానాలు ఈ ప్రభుత్వం అమలుచేయడం లేదన్నారు. అన్నా క్యాంటిన్, ఎత్తివేసిందని, చెత్తకు పన్ను వేసే విధానం కొత్తగా తీసుకొచ్చిందని ఇష్టానుసారంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. ఎలాంటి జీవనాధారం చూపించకుండా గాంధీనగర్ సమీపంలోని చిన్నపార్కువద్ద దుకాణాలను ఎత్తివేశారని చెప్పారు. తాము అధికారంలో వుంటే ప్రజలు నష్టపోయే నిర్ణయాలు తీసుకబోమన్నారు. విద్యార్థులు చదువుకునేందుకు స్టడి హాల్స్ నిర్మాణం చేపట్టేందుకు కృషిచేస్తానని హామి ఇచ్చారు. స్థానికంగా ఉద్యోగాలు లేవని యువత అడిగిన ప్రశ్నకు సమాధానంగా తన గెలుపే యువత భవిష్యత్తుకు మార్గం అవుతుందని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు అమలవుతున్న విధానాలను ప్రక్షాళన చేసి ప్రజలకు మేలు చేసే కొత్త విధానాలు అమలులోకి తీసుకోస్తామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ వస్తే.. జగన్ వెంట ఎవరు ఉండరు..!

- జగన్ బస్మాసురుడి లాంటి వ్యక్తి
- రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా ముఖ్యమంత్రి మార్చారు
- మాజీ మంత్రి ఫరూక్, యువనేత భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల నోటిఫికేషన్ వస్తే జగన్‌రెడ్డి వెంట ఏవరు ఉండరని ఎమ్మెల్యేలతో పాటు అనేక మంది వైసీపీ నాయకులు టిడిపిలోకి క్యూ కడతారని మాజీ మంత్రి, నంద్యాల నియోజకవర్గ ఇంచార్జీ ఎన్ఎండి ఫరూక్ అన్నారు. జగన్‌రెడ్డి బస్మాసురుడి లాంటి వ్యక్తి అని తన నెత్తిన తానే చెయిపెట్టుకున్నాడని వ్యాఖ్యానించారు. సోమవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా యువతకు జగన్ చేసింది ఏమి లేదన్నారు. చంద్రబాబు అరెస్టు అయినప్పుడు యువత ప్రపంచవ్యాప్తంగా అందోళనలు చేశారన్నారు. ఐటి రంగాన్ని అభివృద్ధిచేసి అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు యువత ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. ప్రతి కొత్తఓటరు టిడిపికి మొదటిసారిగా ఓటువేయాలని చంద్రబాబును సిఎం చేసుకోవాలని వివరిస్తామన్నారు. టిడిపి యువత నేత ఓట్ ఫర్ సిబిఎన్ నంద్యాల పార్లమెంటు ఇంచార్జీ భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఏటా 2.35 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చాక...

2లో

## ఎన్నికల విదులకు వాలంటరీలు దూరం దూరం..!



**నంద్యాల, పిబ్రవరి 12, ప్రభాతవార్తప్రతినిధి** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వాలంటరీలను ఎన్నికల విదులకు దూరంగ ఉంచాలని రాష్ట్ర ఎన్నికల అదికారి ముఖేష్‌మీనా కలెక్టర్లకు అదేశాలు జారీ చేశారు. సోమవారం అయన కలెక్టరు కాన్ఫరెన్సులో మాట్లాడుతూ 2024 సాదారణ ఎన్నికల విదుల్లో నేటి వరకు అన్నింటకి ఉపయోగించకున్న వాలంటరీను ఎన్నికల విదులకు ఉపయోగించరాదని అయన కలెక్టర్లకు అదేశాలు జారీ చేశారు అలా చేస్తే చర్యలు ఉంటాయని చెప్పారు.

## చట్టపరంగా న్యాయం చేస్తాం - ఎస్పీ కృష్ణ కాంత్



**కర్నూలు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1).విఆర్ఓ, పంచాయితీ సెక్రటరీ గవర్నమెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ.24 లక్షలు తీసుకొని నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చి మోసం చేశారని ఆస్పరి మండలం, ములుగుందం కు చెందిన చిన్న తిక్కయ్య ఫిర్యాదు చేశారు. 2) నా పొలాన్ని అన్యాయంగా రిజిస్టర్ చేసుకోవాలని సాగులో ఉన్న జొన్న పంటను కొందరు వ్యక్తులు దొంగలించుకున్నారని హోళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన మహేష్ ఫిర్యాదు చేశారు. 3) నా యొక్క ఇంటికి రస్తా లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆస్పరి మండలం, ఆస్పరి గ్రామానికి చెందిన షేక్షావలి ఫిర్యాదు చేశారు. 4) మామిదలపాడు గ్రామంలోని లాండ్రి స్థలములోకి అక్రమంగా ప్రవేశించిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, సంతోష్ నగర్‌కు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

## రాయలసీమ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించండి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాను కోరినట్లు వర్సిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య బి సుధీర్‌ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాయలసీమ విశ్వవిద్యాలయ ఉప కులపతిగా పదవిబాధ్యతలు స్వీకరించిన ఆచార్య ప్రేమ్‌కుమార్ కడపలో ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడ్డ ప్రాంతమైన కర్నూలు జిల్లాలో నెలకొల్పిన రాయలసీమ విశ్వవిద్యాలయ పురోగతికి అవసరమైన నిధుల మంజూరు విషయంలో సహాయ సహకారాలు అందించాల్సిందిగా ఆయన విన్నవించారు. స్పందించిన ఉపముఖ్యమంత్రి యూనివర్శిటి అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని హామి ఇచ్చినట్లు వైస్ ఛాన్సులర్ తెలిపారు. యూనివర్శిటి పురోభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## స్పందన సమస్యలు సత్వరమే పరిష్కరించండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీ హాల్‌లో స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టరుతో పాటు డిఆర్వో ఎ పద్మజ, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి సత్వరమే పరిష్కారం చూపేందుకు అధికారులు శ్రద్ద తీసుకోవాలని అదేశించారు. ఏ ఒక్క ధరఖాస్తు బియాడ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న హౌసింగ్, విద్య, వైద్యం, వ్యవసాయం, లబ్దిదారుల సంక్షేమ పథకాలు తదితర అంశాల్లో నిర్ధేశించిన లక్ష్యాలను నిర్ణితకాల పరిమితిలోగ సాధించాలన్నారు. రానున్న ఎన్నికల నిర్వహణకు అధికారులకు అప్పగించిన పనులను ఇప్పటి నుంచే పకడ్బంది ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు పనులు చేయాలని అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామస్థుడు మాధవరెడ్డి తనకు కానాల గ్రామంలో సర్వేనం.267-2లో 2.97 ఎకరాలు ఆయన కొడుకు సర్వేనం.267/2లో 1.75 ఎకరాలు మరియు 268/2లో 0.23 సెంట్ల పొలం ఉందని వీటికి సంబంధించిన అడంగల్ అన్‌లైన్‌లో చూపిస్తుంది కానీ 1 బి అన్‌లైన్‌లో రావడం లేదని, 1బి అన్‌లైన్ చేయించగలరని కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామస్థురాలు లీలావతి తన రేషన్‌కార్డు అవుకు మండలం మంగపల్లె గ్రామ అడ్రస్‌లో ఉందని ఆ అడ్రస్‌ను జూలేపల్లె గ్రామానికి మార్చాలని కోరుతూ కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. కోవెలకుంట్ల మండలానికి చెందిన మంజుల తాను డిగ్రీ వరకు చదువుకున్నానని చదువుకునే సమయంలో కుష్టువ్యాధికి గురై ఇప్పటికి బాధపడుతున్నానని తనకు ఎలాంటి జీవనాధారం లేదని నాకు ప్రభుత్వ కార్యాలయంలో ఏదైనా ఉద్యోగం ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. ఇంకా ఇంకా ఈకార్యక్రమంలో 164 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టరుకు ఆర్జీలు సమర్పించారు.

## ప్రజా సమస్యల పై అసెంబ్లీలో ఒకరోజైనా.. పోరాడారా ఎమ్మెల్యే గారు..!

- సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న మీకు ప్రజా సమస్యలు పట్టవా
- మళ్లీ అసెంబ్లీకి వెళతారో లేదో అసెంబ్లీ వద్ద సెల్ఫీలు తీసుకోవాలని సూచన
- సొంత కార్యకర్తలే నమ్మలేని స్థితిలో మీరున్నారు: మాజీ మంత్రి



**చాగలమర్రి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ప్రజా సమస్యల పై అసెంబ్లీలో ఏ ఒక్కరోజైనా నోరు విప్పి మాట్లాడారా ఎమ్మెల్యే గారు అని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఎద్దేవా చేశారు. సోమవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లు గొడిగనూరు గ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి వచ్చిన వీరికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాలుకాలో ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలందరికి తెలుసునన్నారు. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలు ఎమ్మెల్యే, ఎంపిలుగా ఉన్న సమయంలో అభివృద్దే ధ్యేయంగా పనిచేశారన్నారు. కేవలం కుటుంబ సొంత సంపాదన తప్ప ప్రజా సమస్యలుపట్టని ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది ఈయననే ఆమె ఎద్దేవా చేశారు. సొంత కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లనే ఈ రోజు వారు భూమా కుటుంబం వైపు, తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు. తాలుకాలో ఏ గ్రామానికి వెళ్లినా కూడా మా వెంట నడుస్తామని స్వచ్చందంగా వారి వారికే పార్టీలోకి వస్తున్నరన్నారు. సొంత ఆదాయం తప్ప ప్రజా సమస్యలు పట్టని మీకు మీ కార్యకర్తలే మీకు దూరమై మీకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం, గుండాయిజం రాజ్యమేలుతోందని అలాంటి పాలన పోయి మళ్లీ స్వర్ణయుగం రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఒక ప్రాజెక్టుకాని, కంపెనీని కాని తీసుకురాలేని ఈ ప్రభుత్వం మనకు అవసరమా అని ఆమె ప్రశ్నించారు. నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని చివరకు రైతులకు నీళ్ల విడిపించే పరిస్థితి ఈ నాయకులకు లేదన్నారు. యువత మేల్కొని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తాలుకా ప్రజలు తమను ఆదరించాలని గతంలో మాదిరిగానే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, ప్రసాదరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దేశంరెడ్డి, సూర్యనారాయణ, చిన్న నరసింహులు, బాలకృష్ణ, రామసుబ్బయ్య, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కొలిమి ఉసేన్‌వలి, కొలిమి షరీఫ్, సల్ల నాగరాజు యాదవ్, రాంమోహన్, ఈశ్వర్‌రెడ్డి, బ్రహ్మనందరెడ్డి, సంజీవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసిన ఘనత చంద్రబాబుది



**నందికొట్కూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** 2014లో అధికారం కోసం నారా చంద్రబాబునాయుడు పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసం చేశాడని తిరిగి ఇప్పుడు మాయ మాటలతో ప్రజలలోకి వస్తున్నాడని ఆయన కుటమికి బుద్ది చెప్పాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి తెలిపారు. సోమవారం చాముండి పంక్షన్ హాలులో జరిగిన వై.యస్.ఆర్. ఆరా 4వ విడత చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో ఇచ్చిన :హామీలను 99శాతం నెరవేర్చిన ఘనత సి.యం. జగన్‌మోహాన్‌రెడ్డికే దక్కుతుందని, పసుపు కుంకుమ పేరుతో మహిళలను చంద్రబాబు మోసం చేశాడని, ఎన్నికల సమయంలోనే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. యంద్రబాబు పాలనలో కరువు కాటకాలతో ప్రజలు అల్లాడిపోయారని, పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సి.యం. ఎన్నో సంక్షేమ పథకాలు అంధిస్తున్నారని, ఆసరా పథకాన్ని మీరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఆయన తెలిపారు. మహిళలతో కలిసి బైరెడ్డి సిద్దార్థరెడ్డి, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డా.సుధీర్‌దారా సి.యం. చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం 695 స్వయం సహాయ సంఘాల గ్రూపులకు రూ.5.15 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి.మురళీకష్ణారెడ్డి, జడ్పీటిసి కరిమున్నీసాబేగం, సింగిల్ విండో చైర్మన్లు మద్దూరు సతీష్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్‌రాహాత్, మండల ఉపాధ్యాక్షులు పబ్బటి రవి, మంజుల, వైకాపా మండల పార్టీ కన్వీనర్ జి.రవియాదవ్, మండల జేయేసి కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, సర్పంచులు, యం.పి.టి.సి.లు, అధికారులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

**మిడుతూరులో రూ.3,21,53,175ల చెక్కు పంపిణి :** వై.యస్.ఆర్. నాలుగువ విడత చెక్కుల పంపిణి కార్యక్రమంలో బాగంగా 596 గ్రూపులకు 5960 మంది సభ్యులకు మిడుతూరులో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.దారా సుధీర్ ముఖ్య అతిథులుగా పాల్గొని రూ.3,21,53,175ల చెక్కును పొదుపు సంఘాలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి ఆసరా పథకం పెట్టారని కావున మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పటిసి యుగంధర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి స్తానిక నాయకులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## రెండు మోటర్ సైకిళ్లు ఢీ

**- ఇరువురు మృతి**



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రం సమీపంలోని జమ్మలమడుగు సర్కిల్ వద్ద రెండు మోటర్ సైకిళ్లు ఢీకొని ఇరువురు వ్యక్తులు మృతి చెందిన అత్యంత విషాదకర సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి సుబ్బరాయుడు(47) పని నిమిత్తం మోటర్ సైకిల్ పై కల్వటాల వైపు వెలుతుండగా కల్వటాల నుండి మరో మోటర్ సైకిల్ పై కొలిమిగుండ్ల వైపు వస్తున్న హర్షవర్ధన్(25) అదుపుతప్పి రెండు మోటర్ సైకిళ్లు పరస్పరం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన హర్షవర్ధన్ అక్కడిక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన కుమ్మరి సుబ్బరాయుడును చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. కల్వటాల గ్రామానికి యువకుడు హర్షవర్ధన్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సీఐ గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



(ఫైల్‌ఫోటో)

## గుంతలో పడితే .. అంతే సంగతులు..!

**- ప్రమాదకరంగా మారిన గుంత...**
**- అధికారుల అలసత్వమే కారణం..!**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త;** రోజురోజుకు ప్రమాదాలు అధికమవుతున్నాయని చెప్పవచ్చు. ఇందుకు ప్రధాన కారణం సంబంధిత అధికారుల అలసత్వమేనని పేర్కొనవచ్చు. ప్రధాన రోడ్డులో భారీ గుంతలు పడి నెలలు గడుస్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌కు వెళ్లే రోడ్డులో సుంకులమ్మవ్వ దేవాలయం ముందు ఒక భారీ గుంత ఏర్పడి మూడు నెలలయ్యింది. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పలుమార్లు ప్రమాదాలు జరిఆయి. పక్కనే ఆర్అండ్‌బి ప్రధాన కార్యాలయం ఉన్నా వ్యర్థమని చెప్పవచ్చు. ఇంకా ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. పక్కనే ఒక ముఖ్యమైన పాఠశాల కూడా ఉంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్పందన ఫిర్యాదులకు.. ప్రాధాన్యత ఇవ్వండి

**- పోలీస్ స్పందనకు 102 ఫిర్యాదులు**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** స్పందనకు వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఫిర్యాదులు పునరావృతం కాకుండా చట్టపరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. సోమవారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 102 ఫిర్యాదులు స్వీకరించామని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సంబంధిత సబ్‌డివిజన్ పోలీస్ అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరిధిలో ఫిర్యాదుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. స్పందనకు వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని అదేశించారు. స్పందనలో ఎక్కువగా సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల అసి_పంపకాలు, మనస్పర్థలు లాంటి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. స్పందన ఫిర్యాదుల్లో కొన్ని..నా కుమారులు నా పొలం బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటి నుండి వెళ్లిపోమన్నారు. అన్నం పెట్టకుండా మద్యం తాగివచ్చి నన్నుబాధపెడుతున్నారని నాకు న్యాయం చేయండని వెలుగోడు మండలం రేగడగూడురు గ్రామానికి చెందిన చాబోలు జాషువా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నాకుమారుడు నాకు చెప్పకుండా నాకు హక్కుకలిగిన ఇంటిని వేరేవారికి విక్రయించారని నా జీవనం కొరకు కొంత డబ్బులు ఇప్పించగలరని బేతంచెర్ల గ్రామానికి పాపసాని వెంకటలక్ష్మమ్మ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నాకు రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని గుంతకల్లు గ్రామానికి చెందిన పి రవీంధ్ర రూ.4 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని కొలిమిగుండ్ల మండలం కలవటాలకు చెందిన షేక్ గైబుషావలి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నా భర్త యేసురత్నం ఇరిగేషన్ శాఖ నందు పనిచేసేసమయంలో ఆతని సహచర ఉద్యోగి వెంకటసుబ్బయ్య ఇద్దరు కలిసి బనగానపల్లెకు చెందిన దేవేంద్రగౌడ్ వద్ద రూ.1.50 లక్షలు అప్పు తీసుకున్నారని నా భర్త చనిపోయిన తరువాత నన్ను ఒక్కదాన్నే మొత్తం డబ్బులు కట్టమని కోర్టు నుండి నోటీసు పంపి నాకు రావాల్సిన రిటైర్‌మెంటు డబ్బురాకుండా అపేశానని నాపిల్లల బతుకుదేరువు కష్టంగా ఉందని న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎస్‌బి సిఐ రవీంద్ర, ఎస్ఐ హరినాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# బలిజ సంఘీయులు అన్ని రంగాల్లో రాణించాలి - ఎమ్మెల్యే

## - బలిజ కులస్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయి





**బనగానపల్లె, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బలిజ సంఘీయులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా బనగానపల్లె మండల శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన శ్రీకృష్ణదేవరాయుల విగ్రహాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని బలిజ సంఘం నాయకులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బలిజ సంఘీయులు ప్రతి ఏటా కార్తీకమాసంలో నిర్వహించుకునే వనభోజన కార్యక్రమంలో సంఘీయులు శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని తనను కోరారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుర్తు చేశారు. ఈ మేరకు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో చేపట్టిన జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న డివైడర్‌లో విగ్రహాన్ని ఏర్పాటుకు చేసుకుంటామని బలిజ సంఘీయులు తెలిపారని ఆయన అన్నారు. రాయల వారి పాలనలో నాటి రాయలసీమ రతణల సీమగా పేరు గాంచిందని అలాంటి పరిపాలన అందించినటువంటి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయుల విగ్రహం బనగానపల్లె పట్టణంలో ఆవిష్కరించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. రాబోయే రోజుల్లో శ్రీకృష్ణదేవరాయుల రాతి విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాని మండల బలిజ సంఘీయులను కోరారు. 1471వ సంవత్సరంలో జన్మించి 1509 సంవత్సరంలో రాజ్యాభిషేకం చేపట్టి కేవలం 38 సంవత్సరాల కాలంలోనే ప్రపంచ చరిత్ర పుటల్లో శ్రీకృష్ణదేవరాయుల పేరును చిరస్థాయిగా నిలుపుకోవడం జరిగిందన్నారు. కేవలం రాజుగానే కాకుండా అమూక్తమాల్యద గొప్ప కావ్యాన్ని రచించినటువంటి గొప్ప కవి అని కొనియాడారు. అంతేకాకుండా వారు ఆస్థానంలో అష్టదిగ్గజాలు అనే ప్రత్యేక కవులు కూడా ఉండేవారని తెలిపారు. ఆయన పరిపాలన రాయలసీమలో రతణలు కాసులుగా వేసి అమ్మేవారని అటువంటి పరిపాలన సాగించినటువంటి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయుల విగ్రహాన్ని బలిజ సంఘీయులు బనగానపల్లె పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయుల హయాంలో రైతులు సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో చెరువులను తవ్వించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే భారతదేశంలోని గొప్ప గొప్ప దేవాలయాలు శ్రీకృష్ణదేవరాయుల కాలంలోనే కట్టించారని గుర్తు చేశారు. మండలంలోని బలిజ సంఘీయులు మా కుటుంబానికి ఎంతో ఆత్మీయులని పక్కన ఉన్న లింగంబోడు, జోలాపురం గ్రామాల్లోని బలిజ సంఘీయులను తాము బంధువరుసలతో పిలిచేవారమని ఆయన గుర్తు చేశారు. మండలంలోని బలిజలు తమకు బంధువులతో సమానమని ఆయన అన్నారు. ఏ పనైనా బలిజ సంఘీయులు కలిసికట్టుగా చేసుకోవాలని వారు ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని వారికి అన్ని విధాలుగా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాము రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి మండలంలోని బలిజ సంఘీయులు తమ వెన్నంటి ఉన్నారని, పీఆర్పీ పార్టీ తరుపున తాను మొదటి సారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు, రెండవసారి 2019 ఎన్నికల్లో బలిజలు తనకు అండగా నిలబడ్డారని అలాగే 2024 ఎన్నికల్లో కూడా తనకు అండగా నిలబడి తనకు ఓటువేసి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు వారి వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల బలిజ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు సూరా రామసుబ్బయ్య, ఉపాధ్యక్షులు రామకృష్ణాపురం రవి, గోవిందిన్నె వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాసులు, ఉపకార్యదర్శి కూరాకుల సుబ్బారెడ్డి, కోశాధికారి నీలి రమేష్, కమిటీ మెంబర్లు జోలాపురం నాగార్జునరెడ్డి, సాధనగిరి నాగార్జునరెడ్డి, గాలి ప్రసాదరెడ్డి, సాధుకొట్టం కూరాకుల శ్రీనివాసులు, సూరా కిషోర్, సుంకరి సుధాకర్, శ్రీరాముల గోపాల్, గాలి మధు, శ్రీనివాసులు, రాంమోహన్, శ్రీరాముల రామేశ్వరుడు, సంద్ర రామసుబ్బారెడ్డి, కృష్ణుడు, విభూదయ్య, ప్రసాద్, వై.వి.రమణ, నాగేశ్వరరావు, జర్నలిస్టులు రామదాసురెడ్డి, ఉప్పు రాజశేఖర్, సివిఆర్ నారాయణ, మధు, సుబ్బయ్య, కుమారస్వామి, కాకి రంగారెడ్డి, శ్రీరాముల రామేశ్వరుడు, బాలనరసింహుడు, నీలి ప్రసాద్, చిన్నపుల్లయ్య, చెరువుపల్లె సూర్యనారాయణరెడ్డి, ఎయిర్‌టెల్ మనోహర్, చిన్నపుల్లయ్య, బనగానపల్లె ఎస్ఐ రామిరెడ్డి, మండలంలోని బలిజ సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి భారతం తెలుగు చిత్రాన్ని వీక్షించిన బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** డా.ఎర్రా శ్రీధర్‌రాజు నేటి వైసీపీ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రధాన ఇతివృత్తంగా రూపొందించి నిర్మించి కథానాయకుడిగా నటించిన "నేటి భారతం" తెలుగు చలన చిత్రాన్ని సోమవారం నగరంలోని బెంజ్‌హెవేన్ మినీ థియోటర్‌లో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, నిర్మాత కథానాయకుడు డా.ఎర్రా శ్రీదర్‌రాజు, నాని చల్లా ప్రసాద్‌లతో పార్టీ నాయకులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈసందర్భంగా బిటి నాయుడు మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా సినిమాలోని అన్ని అంశాలను డా.ఎర్రా శ్రీదర్‌రాజు ఒకే పాత్రలో అన్ని సమస్యలను ఎంతో గొప్పగా చూపించగలిగి నటించారని ఈసినిమా ట్రైలర్, పోస్టర్‌ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా విడుదల చేయడం జరిగిందని దర్శకులు భరత్ సినిమాను తనదైశైలీలో తీశారని సినిమా ఎంతో అద్భుతంగా ఉందని ఏపీలో ప్రజలు ఎదుర్కొనుచున్న సమస్యలను, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రాజధాని అమరావతిని, మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట సమస్యలపై ప్రశ్నించిన జర్నలిస్టుల అరెస్టులు, దమనకాండలు వంటి అంశాలను కళ్ళకు కట్టినట్లు చూపారని పేర్కొన్నారు. సినీనిర్మాత దర్శకులు శ్రీధర్‌రాజు, చల్లా ప్రసాద్, నానిలు మాట్లాడుతూ ఈచిత్రాన్ని గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, మహాబలేశ్వరం, హైదరాబాద్ వంటి నగరాల్లో చిత్రీకరించడం జరిగిందని ప్రస్తుత ప్రజావ్యతిరేకవిధానాల వైసీపీ ప్రభుత్వం గురించి రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాలను అలోచింపచేసేలా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వర్‌యాదవ్, పి నాగేంద్రకుమార్, లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి ప్రసాద్, యువత ఉపాధ్యక్షులు పేరుపోగు రాజు, రామకృష్ణ, కష్ణ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ వస్తే.. జగన్ వెంట ఎవరు ఉండరు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జాబ్‌క్యాలెండర్ మరిచారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో విద్యార్థుల కోసం బెస్ట్ అవెలబుల్ స్కీమ్, విదేశీ విద్య, ఫీజు రీయింబర్స్‌మెంటు వంటి కార్యక్రమాలు చేపట్టి మధ్యతరగతి విద్యార్థులు కార్పొరేట్‌స్థాయిలో చదువుకునే అవకాశం కల్పించామన్నారు. డిగ్రీలు, పిజిలు చదివిన విద్యార్థులకు వాలంటీర్లుగా, బ్రాందిషాపుల్లో ఉద్యోగాలు కల్పించి ఇవే ఉద్యోగాలు అన్నట్లుగా జగన్‌రెడ్డి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే యువతకు ప్రత్యేక స్కీమ్ ఏర్పాటు చేసి 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత నారా లోకేష్ తీసుకుంటారన్నారు. ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగభృతి చెల్లిస్తామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో యువత అలోచించి ఓటు వేయాలని అత్యధికశాతం యువ ఓటర్లు ఓటర్‌గా నమోదు చేసుకున్నారని వీరందరు మొదటిసారిగా ఓటు వేయబోతున్నారని భూమా విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓటు ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రారంభించారని ఈకార్యక్రమం ప్రతినియోజకవర్గంలో ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఓటర్లను కలుస్తామని భూమా విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎపిజె అబ్దుల్‌కలాం వంటి వారిని రాష్ట్రపతిగా చేసిన ఘనత చంద్రబాబునాయుడిది అన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్, కృపాకర్, టిడిపి నాయకులు గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం తరుపున మహిళకు ఆర్థిక సహాయం



**బనగానపల్లె, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన శాలివాహన మహిళ పుల్లమ్మకు చేయూతనిస్తూ రూ.10వేలు ఆర్థిక సహాయం సోమవారం బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని 6వ వార్డుమెంబర్ కె.సురేష్ మాట్లాడుతూ పుల్లమ్మ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం కొత్తపేట కుమ్మరుల ద్వారా తెలుసుకుని సోమవారం పుల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, శివరామ్, నాగరాజు, రవి, తిమ్మరాజు, తిమ్మయ్య, చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

## మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి..

### - మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది

**ఆలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో సుమారు 20వేలకు పైగా మాలలు ఓటర్లుగా ఉన్నారన్నారు. ఆలూరు తాలుకలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాలలకు సరైన రాజకీయ గుర్తింపు ఇవ్వకుండ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మాలలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు చిన్న చిన్న పదవులు కట్టబెట్టి చేతులు దులుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఎన్నికలప్పుడు మాత్రం మాలలకు అది చేస్తాం..ఇది చేస్తాం..అంటూ ఉత్తుత్తి మాటలు చెప్పి అధికార పీఠం ఎక్కాక ఆ ఊసే ఎత్తకుండ మాలలను అన్ని రాజకీయ పార్టీల నాయకులు అణగతొక్కుతున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా ఎమిటో నిరూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు చిన్నహోతూరు భరత్, వెంకటరాముడు, గాదిలింగప్ప, లక్ష్మన్న, గోవిందు, బసవరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం పార్వేట ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** పార్వేట ఉత్సవాల్లో భాగంగా అహోబిల శ్రీలక్ష్మీనంసింహస్వామి ఉత్సవ పల్లకీ సోమవారం ఎంపిడిఓ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఈసందరభంగా ఎంపీపీ గజ్జల రాఘవేంద్రా రెడ్డి, ఎంపిడిఓ వెంకటరమణారెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో ఎంపీపీని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉత్సవ పల్లకీ డిఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకుంది. డిఎస్పీ కార్యాలయం వద్దకు పల్లకీ చేరుకోగానే సిఐ హనుమంతునాయక్, రూరల్ ఎస్ఐ నరసింహులు తమ సిబ్బందితో పల్లకీని మోశారు. పల్లకీలో వెలసిన శ్రీజ్వాలా నరసింహస్వామి, శ్రీప్రహ్లాదవరదస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నంద్యాలలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులుకు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు, విద్యార్థి జేఏసీ నాయకులు వేణుమాధవ్ రెడ్డిలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నంద్యాలలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహారదీక్షలు, వినతిపత్రాలు అందజేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రిలే నిరాహారదీక్షలు చేపడుతామని వారు స్పష్టం చేశారు.

## ఆరోసారి కూడా అంతే..మరోమారు వాయిదా..!

### :- ఆలయ పశువుల దాన దహనం

**మద్దికెర, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు ఆరోసారి తలనీలాల వేలంపాట నిర్వహణ వాయిదా వేయడం జరిగింది. సరైన వేలంపాట దక్కక మరోమారు 17వ తేదీకి వేలంపాట వాయిదా వేయడం జరిగిందని ఆలయ చైర్మన్ దస్తగిరి గౌడ్, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే దేవాలయానికి సంబంధించి పశువుల దాన దహనం కావడం జరిగిందని అది విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన లేదా ఎండ తీవ్రత వలన అనేది తెలియాల్సి ఉందన్నారు. ఏదేమైనప్పటికీ దాదాపు మూడు ట్రాక్టర్ల జొన్న సొప్పు, రెండు ట్రాక్టర్ల వరిగడ్డి దహనమైనట్లు తెలిపారు.

## టీడీపీ టికెట్ ఇస్తే పోటీకి సిద్దం-మాచాని సోమనాథ్

**గోనెగండ్ల ఫబ్రవరి 12 ప్రభాతవార్త :** టీడీపీ టికెట్ ఇస్తే నేను పోటీకి సిద్దంగా ఉన్నాని డాక్టర్ మాచాని సోమనాథ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆయన పర్యటించారు. అనంతకు ముందు మండల పరిధిలోని వేముగోడులోని మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డిని మాచాని సోమనాథ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని పుట్టపాశం, హెచ్ కైరవాడి, వేముగోడు, బైలుప్పల, గంజహళ్ళి, గోనెగండ్లలలో పర్యటించి టీడీపీ నాయకులతో కలిశారు. టీడీపీ టికెట్ ఇస్తే మీరందరూ నాకు సహకరించాలని ఆయన కోరారు. అలాగే మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ బాలబ్రమయ్య ఆచారి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ కురువ బుడ్డప్ప, టీడీపీ మండల టీఎన్‌టీయూసీ చెన్నల రాయుడు, జిల్లా కళారంగా సాంస్కృతిక విభాగ ఉపాధ్యక్షుడు కౌలుట్లయ్యనాయుడు, జనసేన నాయకులు గానిగ బాషా, మాలిక్, వారిని కలసి నాకు టీడీపీ టికెట్ ఇస్తే ఆదరించాలని కోరారు. అలాగే టీడీపీ అధికారంలో వస్తే సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేస్తాం అన్నారు. రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలను పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఎస్సై గా హరిప్రసాద్ బాధ్యతలు



**కొత్తపల్లి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త :** కొత్తపల్లి ఎస్సై గా హరిప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల టూ టౌన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్ ను కొత్తపల్లి ఎస్సై గా బదిలీచేశారు. కొత్తపల్లి ఎస్సై గా పనిచేస్తున్న హుస్సేన్ భాష ను ఏపీ ట్రాన్స్‌కో కడప జిల్లా కు బదిలి చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.

## గుత్తి సర్కిల్‌కు చదువుల రామయ్య సర్కిల్ పేరు పెట్టాలి

**పత్తికొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** పట్టణంలో గుత్తి టర్నింగ్ సర్కిల్‌కు స్వర్గీయ కామ్రేడ్ చదువుల రామయ్య సర్కిల్‌గా పేరు పెట్టాలని సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు. పట్టణంలో గుత్తి టర్నింగ్ సర్కిల్‌కు స్వర్గీయ కామ్రేడ్ చదువుల రామయ్య సర్కిల్‌గా పేరు పెట్టాలని గ్రామ పంచాయతీ తీర్మాణం చేయాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో పత్తికొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి డి నరసింహులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ స్వర్గీయ చదువుల రామయ్య అని అన్నారు. మన ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన నాయకులను స్మరించుకోవడం వారు చేసిన సేవలను గుర్తు చేసుకోవడం ప్రస్తుతం ప్రజల భాద్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తిమ్మయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్రకుమార్, కారన్న, గురుదాసు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి తదితరులున్నారు.

## ప్రజా సంక్షేమం, రాజన్న రాజ్యం వైఎస్ షర్మిలతోనే సాధ్యం..!

### :- ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ

**హొళగుంద, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం, రాజన్న రాజ్యం వైఎస్ షర్మిలతోనే సాధ్యమని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం, ఆలూరు అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే రెండ్రోజుల క్రితం ప్రస్తుత ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణస్వామి మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆస్పరి జడ్‌పిటిసి దొరబాబును ఫోన్‌లో నానా దుర్భాషలు మాట్లాడుతూ బెదిరింపులకు గురిచేయడం సరైంది కాదని నారాయణస్వామిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా, ఎస్‌సి సెల్ తాలుక అధ్యక్షులు లింగంపల్లి రామాంజనేయులు, పరిశప్ప, మహేష్, సీనియర్ నాయకులు కరెంటు గోవిందు, వీరాంజనేయులు, మార్లమడికి రంగన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరు టిడిపి టికెట్‌ను కోట్ల సుజాతమ్మకే ఇవ్వాలి

### :- మాజీ ఎంపిపి రత్నమ్మ

**ఆస్పరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆలూరు అసెంబ్లీ టికెట్‌ను ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మకే ఇవ్వాలని ఆస్పరి మాజీ ఎంపిపి మేడబోయిన రత్నమ్మ, మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్, మాజీ మండల కన్వినర్ ఎస్ తిమ్మన్నలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో వారు విలేకర్లతో మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కోట్ల కుటుంబంతోనే సాధ్యమవుతుందన్నారు. నాలుగున్నరేళ్లలో ప్రతిపక్షంలో ఉండి ఆలూరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సమస్యలపై పోరాటాలు చేసి అండగా నిలిచారన్నారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో కోట్ల కుటుంబం అంటే ఒక పేరున్న కుటుంబం అన్నారు. వేదావతి, గుండ్రేవుల, నగరడోన రిజర్వాయర్లు పూర్తి చేయించి కర్నూలు జిల్లా అభివృద్ధికై పార్టీలో చేరారని తెలిపారు. కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతమైందని తెలిపారు. తెదేపా అధిష్టానం ఆలూరు టిడిపి టికెట్‌పై జాప్యం చేయకుండ కోట్ల సుజాతమ్మ పేరును ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న, తెలుగు యువత మండల అధ్యక్షులు యాగంటి రాఘవేంద్ర, వార్డు మెంబర్లు ఫోటో వీరేష్, హంపయ్య, మహేష్ తదితరులున్నారు.

## నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు

**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ సోమవారం మున్సిపల్ కార్మికులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రంజిత్, ప్రతాప్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను నమ్మించి మోసం చేశాడని మాయమాటలు చెప్పి మోసం చేయడం జగన్మోహన్‌రెడ్డికి అలవాటు మారిందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సంఘం నాయకులు శివరాముడు, మస్తాన్, మంగమ్మ, చిన్నమ్మ, జయమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వర్లకు పల్లకిసేవ



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ అమ్మవార్ల ఉత్సవవిగ్రహాలను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రదోషకాల పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటనష్ట పరిహారం అందించి ఆదుకోవాలి

**హొళగుంద, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** 2023ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఏఐకెఎస్ మండల కార్యదర్శి వెంకటేష్ అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ ప్రసాద్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువుతో దెబ్బతిన్న రైతాంగానికి తక్షణమే ఇన్‌పుట్ సబ్సీడీ ఇవ్వాలన్నారు. జిల్లాలో 25మండలాలు ఉంటే దాదాపు అన్ని మండలాల్లో పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో 22మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిందని జిల్లాలో కర్నూలు, తుగ్గలి, కృష్ణగిరి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించలేదన్నారు. మాదిరైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతాంగానికి కరువు సహాయక చర్యలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సీడీని తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం నాయకులు రవికుమార్, పంపన్న, ఈరన్న, బసవరాజు తదితరులున్నారు.

## 16న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి

**ఆలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భూపేష్, సిపిఎం మండల కార్యదర్శి షాకీర్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆలూరు పట్టణంలోని జ్యోతిబసు భవన్‌లో సిఐటియు జిల్లా సహాయ కార్యదరి శ్రీనారాయణస్వామి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రవాణా రంగం గ్రామీణ అంతా దేశవ్యాప్తంగా బంద్ చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రైతు కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ చేపడుతున్నాయని ఈ బంద్‌కు అందరు సంపూర్ణ మద్దతు తెలిపి ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఈరన్న, గోపాల్, ఏఐటియుసి నాయకులు శివ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ తదితరులున్నారు.

## గ్రామ అభివృద్దే తమ లక్ష్యం :- సర్పంచ్ వెంకటరెడ్డి

**హొళగుంద, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని పెద్దగోనెహాలు సర్పంచ్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దగోనెహాలు గ్రామంలో డ్రైనేజీ కాలువలలో పూడిక, చెత్తాచెదారం తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారం, పూడిక నిండిపోవడంతో దుర్వాసన వెదజల్లడంతో గ్రామంలో ఎస్‌సి, బిసి కాలనీతో పాటు పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.

## పంటనష్ట పరిహారం రైతుల ఖాతాల్లో జమచేయాలి

**దేవనకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఖరీఫ్, రబీ సీజన్లలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్న కరువు రైతులకు పంట నష్ట పరిహారం వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, రైతు సంఘం నాయకులు శ్రీరాములు, సిఐటియు మండల కార్యదర్శి అశోక్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు ఖరీఫ్, రబీ సీజన్లలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ కార్యక్రమానికి రైతుసంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు తక్షణమే ప్రభుత్వాలు చొరవ చూపి పంట నష్ట పరిహారం రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. కరువు నేపథ్యంలో 200రోజుల పనిదినాలు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల భీమా పథకాన్ని వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు యూసుఫ్‌భాష, బడేసాబ్, పాండు, బజారి, శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, రాముడు తదితరులున్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**ఆదోని రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ, వైసిపి నాయకుడు అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో తాగునీటి కొత్త పైప్‌లైన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోకి వెళ్లే ప్రధాన నీటిపైపులైన్ పగిలిపోయి గ్రామాల్లోకి నీరు సరిగా రావడం లేదని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి దృష్టికి తెచ్చారన్నారు. అందులో భాగంగా నేడు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు నరసింహమూర్తి సహాయంతో గ్రామంలో కొత్త పైపులైన్లు వేయడం జరిగిందన్నారు.

## టీడీఎస్ నిబంధనలపై అవగాహన సదస్సు

**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో ఆదాయపుపన్ను శాఖ ఆధ్వర్యంలో సోమవారం సబ్ ట్రెజరీ, డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులకు టీడీఎస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఓ ఎం.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో కర్నూలు ఆదాయపు పన్ను శాఖ అధికారి ఎం.శతానంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి సమర్పించే ఇన్‌కం ట్యాక్స్ టీడీఎస్‌లో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నియమ నిబంధనల మేరకు టీడీఎస్‌లను అందజేయాలని తెలిపారు. టీడీఎస్, ప్రొవిజన్స్ యొక్క ప్రాముఖ్యత మరియు ఆచరణ అవసరాలకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే ఆదాయపు పన్ను శాఖ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఆదాయపు పన్ను శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దుఖానాలు ముందర బైకులు అపవద్దన్న సిఐ

**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయం వద్దనుండి ముదిగేడు. మలుపు, జమ్మలమడగు మలు వరకు దుఖణాల వద్ద బైకులు అపవద్దని సిఐ జయచంద్రహెచ్చరికలు జారీ చేశారు. సోమవారము సాయంత్రము అయన రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లుతు బండ్లు అపవద్దని ఈ రోజు కేవలము హెచ్చరిక మాత్రమే రేపటి నుండి బండ్లు కనిపిస్తే అవి అక్కడ ఉండవు, పోలీసు స్టేషన్‌కు చేరుతాయని అక్కడ ఏమి జరుగుతుందో మీకు అర్థము అయి ఉంటుందని హెచ్చరించారు. అమ్మయ్యా ఇంత కాలానికి ట్రాఫిక్ సమస్యను తీర్చే సిఐ వచ్చినందుకు ప్రజలు ప్రయానికులు సిఐకి కృతజ్ఞతలు చెబుతున్నారు. ఇలాంటి అదికారులు పుస్కరాలకు ఒక సారి వస్తార ంటే ఇదేనేమో

## అర్జీలను నాణ్యతతో పరిష్కరించండి

### జగనన్నకు చెబుదాం - స్పందనలో డిఆర్ఓ



**కర్నూలు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా రెవెన్యూ అధికారి కె మధుసూదన్ రావు, స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె మధుసూదన్ రావు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. అదే విధంగా స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంటును కార్యాలయల వద్దకు పిలిపించి ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని దీని వల్ల అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టి తీర్థము పుచ్చుకున్న గోళ్ల రాజేష్



నంద్యాల, పి్రబవరి 12,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల పట్టణానికి చెందిన అర్యవైశ్య ప్రముఖుడు పారిశ్రామిక వేత్త అయిన గోళ్ల రాజేష్ ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టి తీర్థము పుచ్చుకున్నారు. నంద్యాల, పార్లమెంటు ఇంచార్జి లక్ష్మినరసింహ యాదవ అబ్జరర్ జకరయ్యల సమక్షంలో సోమవారము కాంగ్రెస్ పార్టిలో గోళ్ల చేరారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ తానే గతంలో కూడ కాంగ్రెస్‌వాదినే అయితే కొన్ని కారణాల వల్ల కొంత కాలము దూరముగా ఉన్నానని చెప్పారు. మతతత్వ పార్టి అయిన బిజేపిని మట్టి కరిపించాలంటే రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టి అదికారములోకి రావాలని కోరారు.

## నంద్యాలలో ఆటో డ్రైవర్‌ను చెప్పుతో కొట్టిన మహిళ



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి సమీపంలో ఆటో డ్రైవర్‌ను ఓ మహిళ చెప్పుతో కొట్టడంతో అవమానం భరించలేక పురుగుల మందుతాగి సోమవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ వెంకటపతి వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గోస్పాడు మండలం బాబానగర్‌కు చెందిన ఓబులేసు అనే వ్యక్తి గత 30 సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆటో తీసుకొని ఓప్రైవేట్ ఆసుపత్రి సమీపంలోకి వచ్చారు. అదే ప్రాంతం నుండి ఓ మహిళ కారులో ఆసుపత్రి సమీపానికి వచ్చారు. సైడ్ ఇవ్వమని ఆటోడ్రైవర్‌కు చెప్పగా అందుకు డ్రైవర్ సైడ్ ఇవ్వకపోవడమే కాక మహిళపై అసభ్యకరంగా మాట్లాడారు. దీంతో మహిళా ఆటో డ్రైవర్‌ను చెప్పుతో కొట్టారు. ఈ అవమానం భరించలేక అదే ప్రాంతంలో ఆటోడ్రైవర్ పురుగుల మందు తెచ్చుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ప్రమాదపరిస్థితుల్లో ఉన్న ఆటో డ్రైవర్‌ను అక్కడే ఉన్న కొంత మంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన తెలిసిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి ప్రాంతంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అంతేకాకుండా మహిళా ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నిచారు. సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన ప్రాంతానికి వెళ్లారు. జరిగిన ఘటనపై వివరాలను బాధితులను అడిగి తెసుకున్నారు. ఈనేపధ్యంలో సిపిఐ అనుబంధ సంఘాలు ధర్నాకు సపోర్టు ఇచ్చాయి. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## కేంద్ర విశ్వవిద్యాలయానికి ఎంపికైన డా.బాశెట్టి లత



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభా తవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రోజ్‌ఘర్ మేళాలో భాగంగా కర్నూలు కెవిఆర్ కళాశాల అధ్యాపకులు డా. బాశెట్టి లత హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాల యానికి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు. సోమ వారం సెంట్రల్ యూనివర్శిటికి నియమించిన పత్రాన్ని కేంద్రమంత్రి మురుగన్ చేతుల మీదుగా హైదరాబాద్ నిసా కేంద్రంలో అందుకున్నారు. సమావేశంలో ప్రధాని వర్చువల్‌గా మీటింగ్‌లో మాట్లాడారని ఆమె తెలిపారు. 2011 నుండి తెలుగు అధ్యాపకురాలిగా ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ఆత్మకూరులో పనిచేసి బదిలీపై కర్నూలు కెవిఆర్ కళాశాలకు వచ్చారు. రచయితగా నాలుగు ముద్రిత గ్రంధాలు, 10 ముద్రిత వ్యాసాలు జాతీయస్థాయి సెమినార్‌లలో 10, అంతర్జాతీయస్థాయిలో ప్రచురితమయ్యాయి. పరిశోధన పత్ర సమర్పణలు జాతీయస్థాయిలో 17, అంతర్జాతీయస్థాయిలో 6 ప్రచురించారు. నేషనల్ బెస్ట్ ఉమెన్ ఫ్యాకల్టీ అవార్డు 2022 పురస్కారం, అంతర్జాతీయ అవుట్‌స్టాండింగ్ టీచర్ అవార్డు 2021-22లో రాష్ట్రస్థాయి పరుగుపందెంలో వెండి, కాంస్యపతకాలు, 2022లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఎస్‌వి సుబ్బారెడ్డి ఫౌండేషన్ 2021 పురస్కారం, ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గుర్తింపు పొందారు. సెంట్రల్ యూనివర్శిటికి ఎంపికైక బాశెట్టి లతను ముద్రిక కళాసంస్థ అధ్యక్షులు పి భాస్కర్, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవుల బసప్ప, చక్రపాణియాదవ్‌లు అభినందించారు.

## వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**చాగలమర్రి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** మండలంలోని గొడిగనూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న వారిని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లు సోమవారం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో సూర్యనారాయణ, బాలకృష్ణ, చిన్న నరసింహులు, సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య, కొచ్చెర్ల నరసింహులు, ప్రతాప్, కొచ్చెర్ల చిన్న నరసింహులు, పవన్ కళ్యాణ్, వనిపెంట రామయ్య, ఎన్. చిన్న నరసింహులు, బాలఅంకాళ్, చిన్న అంకాళ్, పెద్ద అంకాళ్, నడిపి అంకాళ్, రమణయ్య, రవి, రెడ్డిపల్లె ప్రసాద్ వీరి 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గతంలో భూమాశోభా నాగిరెడ్డి ఉన్నప్పుడు ఇప్పుడు పార్టీలో చేరిన కొందరు మన వర్గంలో ఉండి అవతలికి వెళ్లారని కాని ఇప్పుడు వారి నియంతృత్వ పోకడలను సహించలేక తిరిగి సొంత గూటికి చేరుకున్నరన్నారు. వారితోపాటు మరికొందరు కొత్తవారు పార్టీలోకి రావడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారందరూ మా పై నమ్మకంతో చేరారని వారికి ఎలాంటి ఇబ్బందిలేకుండా సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేద్దామని పార్టీలో చేరిన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, ప్రసాదరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామసుబ్బయ్య, కేసి కృష్ణ, కేసి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని ఆశీర్వదిస్తే ప్రజలకు ఆనంద పాలన..

**- హుషారుగా ఉత్సాహంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**

**- పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు**



**తుగ్గలి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** టిడిపిని ఆశీర్వదిస్తే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఆనంద పాలన అందిస్తారని పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని లక్ష్మీతాండ, మిద్దెతాండ, చిగుర్ల గుట్ట తాండ, జప్ల తండ గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టో అందచేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు, పేదప్రజలకు మంచి జీవనోపాధి, కుటుంబాల అభివృద్ధి కొరకై అనేక సంక్షేమ పథకాలు అందాలంటే అది కేవలం తెదేపాతోనే సాధ్యమన్నారు. వైసిపి పాలనలో విసిగి వేసారిన వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఎంతోమంది ఆ పార్టీని వీడి టిడిపిలో చేరుతున్నారన్నారు. దీంతో రాష్ట్ర అభివృద్ధి మరల పురోభివృద్ధి కలగాలంటే అది కేవలం టిడిపి పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. దీంతో రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుని వలెపనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, మండల కార్యదర్శి తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడుచౌదరి, మాజీ ఎంపిపి చంద్రన్న, జొన్నగిరి సర్పంచ్ ఓబులేషు, ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు రాము నాయక్, కొత్తూరు శివరాముడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్య ప్రకాష్, మీటే నాయక్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి

**- పలు పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్**




**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాతనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొలిమిగుండ్ల మండలం మీర్జాపురం, గొర్విమానుపల్లె, పెట్నికోట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీర్జాపురం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద నూతనంగా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు, పైప్‌లైన్, తాగునీటి కుళాయిలు, ఇతర అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. అనంతరం గొర్విమానుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, భవన నిర్మాణాలను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లు ప్రారంభించారు. అనంతరం పెట్నికోట, అంకిరెడ్డిపల్లె గ్రామాల మధ్య నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతులపాపిరెడ్డిలు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల అభివృద్ధిపనులు కళ్ల ముందు కనిపిస్తున్నా ప్రతిపక్షాలు అభివృద్ధి లేదంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, పాఠశాలల్లో నాడునేడు పథకం, అమ్మఒడి, చేయూత లాంటి పథకాలతో గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ మహేశ్వంరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, మొలక రాజారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గొర్విమానుపల్లె సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ యువనేత వైఎస్ జగన్, పులి ప్రకాష్‌రెడ్డి, కామిని తిమ్మారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**:- ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి**



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** గుండెపోటుతో మృతిచెందిన వైసిపి నాయకుడు మంత్రికి గిడ్డయ్య తండ్రి బోయ బంగారప్ప కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు యువనేత వై జయమనోజ్‌రెడ్డి అన్నారు. ఆదివారం వైసిపి నాయకులు మంత్రికి గిడ్డయ్య తండ్రి బోయ బంగారప్ప గుండెపోటుతో మృతిచెందడంతో సోమవారం జయమనోజ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బోయ బంగారప్పకు గత మంగళవారం గుండెపోటు రావడంతో ఆదోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో కర్నూలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఐదు రోజులు చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## మార్కెట్‌యార్డు నందు 2024-25 బడ్జెట్ సమావేశం



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు నందు సోమవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2024-25 బడ్జెట్ అంచనాలు ఆమోదించడం జరిగింది. అనంతరం మార్కెట్‌యార్డు నందు మాజీ అధ్యక్షులు శమంతకమణి వారి సొంత నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు యార్డు నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దా రేణుకరెడ్డి, ఉపాధ్యక్షులు భీమేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి గోవిందు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ కృషి : మురళీమోహన్‌రెడ్డి..



**దొడ్డిబెళగల్(కోసిగి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరగాలన్నదే ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి లక్ష్యమని, ముఖ్యంగా పలు అభివృద్ధి పనులకు కృషి చేస్తూ ప్రజలలో మమేకమై ముందుకు పోతున్నారని మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. సోమవారం మండల పరిధిలోని దొడ్డి బెళగల్ గ్రామంలోని బెళగల్ గ్రామానికి సంబంధించి సుమారు రూ.35 లక్షలతో సీసీ రోడ్లకు మురళీమోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు..మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మురళీమోహన్‌రెడ్డి సోమవారం బెళగల్ గ్రామంలో మురళీమోహన్‌రెడ్డి ఎంపీపీ లవకుశ ఈరన్నతో కలసి భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిదులు కేటాయించడం జరిగిందన్నారు..ఇందులో భాగంగా దొడ్డి బెళగల్ సచివాలయం నందు గడప గడపకు మన ప్రభుత్వం నిధులు కింద సుమారు రూ.35 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు.. మండలంలో పలు గ్రామాల పరిదిల్లో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిపోయిన చోట్లలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పనులు చేపట్టేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు సభ్యులు బుళ్లి నరసింహులు, మల్లికార్జునరెడ్డి, బెళగల్ మాజీ సర్పంచ్ దొడ్డి నరసన్న, కాంట్రాక్టర్ బసిరెడ్డి, ఈడిగ భీమయ్య, వీరన్నగౌడ్, సూర్యకాంతరెడ్డి, డీలర్ ఈరన్న, నరసప్ప, బజారి పాల్గొన్నారు..

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**--బొమ్మిరెడ్డిపల్లిలో ముగిసిన బండలాగుడు పోటీలు..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో పామయ్యతాత తిరుణాల మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను సోమవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూజాకార్యక్రమాల అనంతరం ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవికి గ్రామసర్పంచ్ యన్.సునీత మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు మధుసూధన్‌రెడ్డి, కె.చక్రపాణిరెడ్డి, పి. వెంకటేశ్వరరెడ్డి, యం.సూర్యనారాయణ, టి.రంగయ్య, యం.రామాంజనేయులు, గిడ్డయ్యలతో పాటు వైకాపా కార్యకర్తలు పూలు, బాణసంచా, మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజాకార్యక్రమాలు చేయించి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమన్నారు. రైతులు ఇలా సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలకు దాదాపు 15 జతల వృషభాలు వచ్చాయి. మొదటిబహుమతిని గుంటూరు జిల్లా పి.ఆర్.మెమోరియల్ కుంచెనపల్లి గ్రామ వృషభాలు రూ.50వేలు, రెండో బహుమతి అనంతపురం జిల్లా నారాయణపురం నజీర్‌బాష వృషభాలు రూ.30వేలు, మూడో బహుమతి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పి.ఆర్ పల్లి మంగలి నాగయ్య వృషభాలు రూ.20వేలు, నాలుగో బహుమతి బాపట్ల బల్లికురువ గ్రామ పావులూరి వీరస్వామి చౌదరి వృషభాలు రూ.10వేలు, ఐదవ బహుమతి పత్తికొండ పందికోన గ్రామ ఉప్పరి సుందరప్ప వృషభాలు రూ.5వేలు గెలుచుకున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వెల్దుర్తి సొసైటీ ఛైర్మెన్ కంగాటి వంశీధర్‌రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేశారు. గ్రామ వైకాపా నాయకులు బహుమతులకు దాతలుగా ఉన్నారు. ఈపోటీలను వీక్షించేందుకు వచ్చిన వారందరికి గ్రామసర్పంచ్, నాయకులు అన్నదానంను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సచివాలయం గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్ కుమార్‌రెడ్డి, వెల్దుర్తి సొసైటీ ఛైర్మెన్ కంగాటి వంశీధర్‌రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, గ్రామసర్పంచ్ యన్.సునీత మధుసూధన్‌రెడ్డి, నాయకులు మధుసూధన్‌రెడ్డి, రత్నాపల్లి రమణారెడ్డి, కె.చక్రపాణిరెడ్డి, పి. వెంకటేశ్వరరెడ్డి, యం.సూర్యనారాయణ, టి.రంగయ్య, రత్నాపల్లి భాస్కర్‌రెడ్డి, యం.రామాంజనేయులు, గిడ్డయ్య, వెంకటనాయుడు, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, యన్, తేజేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు కట్టిన ఖాళీ స్థలముకైన నంద్యాలల్లో కప్పము కట్టాలటా?

**నంద్యాల జిల్లాగా మారడము ఇక్కడి ప్రజలకు శాపం?**

**కప్పము కట్టక పోతే షాట్ పాల్ అయుదముగా మారుతోంది**

**మాజీ చైర్మన్ ప్రశ్నలకు సమాదానాలు ఎక్కడ సారూ?**

**నంద్యాల, పి్రబవరి 12, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మున్సుపాల్టిలో ఖాళీ స్థలాలకులంచము ఇంటి నిర్మాణము చేస్తే కప్పము కట్టాల్సిందేనని ఇక్కడ ప్రజాప్రతినిదులు సిబ్బంది ఇంటి నిర్మాణాలు చేసే వారికి హుక్కుం జారీ చేస్తున్నారనే అరోపనలు ఉన్నాయి. నంద్యాల జిల్లా కేంద్రములోకి స్టేట్ బ్యాంకు కాలనీలో ఇళ్ల, దుఖాణాలు కట్టుకోవాలంటే ఇక్కడ రూ 50000కప్పము కట్టితీరాల్పిందే నిర్మాణాలకు మున్సుపాల్టి అనుమతులు ఉన్నాకూడా కప్పము ఖచ్చితము అంటున్నారనే విమర్శలు ఉన్నాయి. అలాగే ఖాళీ స్థలాలకు అనుమతులు కావాలన్నా లంచము ఇస్తుకోక తప్పడము లేదని అంటున్నారు. నిర్మాణాలకు సంబందించి అన్ని సరిగా ఉన్న కూడా లంచము ఇవ్వని వారికి ఏదో ఒక రూపములో వేదించడము పరిపాటి అయింది. అలా కాక పోతే షాట్ పాల్ అనే అయుదమును సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మున్సుపాల్టి ప్లానింగ్ అదికారుల దృష్టికి రాకుండా కింది స్థాయిలోనే అన్ని జరిగిన పిదపనే ఫైలు పై స్థాయికి పోతుంది. పట్టణంలో ఉన్న అన్ని వార్డులో ఈ తంతు నడుస్తు ందని ప్రజలు అంటున్నారు. నంద్యాల ప్రజలు బిల్డర్సు వెంచరులు ఇల్లు నిర్మాణము చేసుకోవాలంటే భయపడుతున్నారు. అయితే మున్సుపాల్టి నిబందన ప్రకారము రెండు సెంట్లల్లో నిర్మాణము చేస్తే ఎలాంటి అనుమతులు అవసరము ఉండవు. అయితే కొందరు రాబోవు కాలంలో ఎవైన ఇబ్బందులు తలెత్తుతాయో అనే అనుమానము. దీనికి తోడు బ్యాంకుల్లో రుణము కోసం మున్సుపాల్టి అనుమతి కోసం తాపత్రయపడుతున్నారు. అన్ని పత్రాలుసరిగా ఉన్న కూడా ఈ కొందరు ప్రజాప్రతినిదులు కప్పము డిమాండు చేస్తున్నారటా. ఇటీవల స్టేట్ బ్యాంకు కాలనీలో హుక్కుం జారీ చేశారని తెలుసోందింది. మావద్ద అన్నీ ఉన్నాయి మరి మీకు ఎందుకు కప్పము చెల్లించాలి ఇది ఏమైన బ్రిటీసు వారి పాలనా? అంటు వాదోపవాదనలు జరిగినట్టు కూడా సమాచారము. నంద్యాల మున్సుపాల్టిలో అంతా రహస్యంగా గోప్యంగా పనులు చెయ్యక పోయిన చేసినట్లు బిల్లు డ్రా అవుతున్నాయని అందుకు ఇక్కడ జరిగే వాటిపై శ్వేత పత్రము ఇవ్వాలని మాజీ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలరు దేశం సులోచన కోరారు. అది కూడా 10 రోజుల్లో ప్రత్యేక సమావేషము ఏర్పాటు చేసి అందరి శ్వేత పత్రాల ప్రతులను అందించాలని డిమాండు చేశారు కాని అమె కోరిన విదముగా నేటికి 13 రోజులు గడుస్తున్నా కూడా ఎలాంటి స్పందన లేదు ఒక వేళ ల కమీషనరు బదలీ అయ్యాడు కదా అంటారేమో నాడు కౌన్సిల సమావేషము చైర్మన్ ఉన్నారు మరి ఎందుకు ప్రత్యేక మీటింగు ఏర్పాటు చెయ్యలేదు అంటే శ్వేత పత్రము విడుదలకు భయ పడుతున్నారు అనే అనుమానము కలుగుతోంది. అలాగే ఇక్కడ కౌన్సిల్ సభ్యురాలు భర్తకు పని చెయ్యక పోయిన జీతము ఇస్తున్నారనే వాదనలు ఉన్నాయి అయన ఏ శాఖలో పని చేస్తున్నారో కూడా తెలియదు అయిన మున్సుపాల్టి అదికారులు బాజీ బిజీగా ఉంటున్నారు తప్ప ఏమీ సమాదానలు ఉండటము లేదనేది నగ్నసత్యం.

## జగనన్నా.. బొమ్మతోనే ... ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గెలిచారు



**కోడుమూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో తామంతా జగనన్న వెంటే ఉన్నాం.. అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మతోనే కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గెలిచారని కోడుమూరు వైసీపీలోని ఒక వర్గంకు చెందిన నాయకులు గోరంట్ల సర్పంచ్ సద్దల బాలక్రిష్ణ, బలరామ్, కౌలుట్ల, అయ్యప్పలు అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే సుధాకర్‌పై విమర్శలు చేసేటప్పుడు అనుభవం ఉంటే వాస్తవ విషయాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని సూచించారు. ప్రస్తుతం కోడుమూరు వైసీపీ పార్టీలో ఉన్న వారందరూ పార్టీల మారి వచ్చిన వారేనన్నారు. అయితే తాను మాత్రం ఇంత వరకు వైసీపీ పార్టీ నుంచే అడుగుపెట్టాను, స్వంతంగా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గోరంట్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిచానన్నారు. అయితే కోడుమూరు సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్టారెడ్డి ఎమ్మెల్యే వర్గాలను పెంచి పోషిస్తున్నారని చేసిన ఆరోపణలు తగదన్నారు. సింగిల్ విండో అధ్యక్ష స్థానం ఎవరి నుంచి వచ్చిందో, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటీసీగా గెలుపొందడానికి ఎవరి దయతో గెలిచావో గుర్తుచేసుకోవాలన్నారు. తామంతా ఏనాడు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిపై విమర్శలు కానీ, ఆరోపణలు కానీ చేయలేదని, అయితే ఇక్కడ ఉన్న ఆవర్గంకు చెందిన వారే పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారన్నారు.

**రాజ్యాంగంలో పార్టీలు మార కూడదని ఉందా :** ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి .. ఎవరి నమ్మకంతో వారు పార్టీలు మారడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు మార కూడదని ... ఎమైన రాజ్యాంగంలో ఉందా అని కోడుమూరు వైసీపీ నాయకులు బలరామ్ అన్నారు. కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ ఆదిమూలపు సతీష్ వచ్చే ఎన్నికల్లో తగడని ప్రజల నుంచి వస్తున్న ప్రస్తావన అని గుర్తు చేశారు. తమకు ఆదిమూలపు సతీష్ శత్రువు కారని, ప్రజల అభిప్రాయంపై తాము పార్టీకి సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కౌలుట్ల, వర్కూరు అయ్యప్ప, ముదుములగుర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కో మైనింగ్ రహదారిలో రైతుల ధర్నా

**- వాహనాల దుమ్ముతో పంటలు ధ్వంసమవుతున్నాయంటూ అన్నదాత ఆందోళన**

**- నష్టపరిహారం చెల్లించాలంటూ డిమాండ్ - నిలిచిపోయిన వాహనాలు**



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** రామ్‌కో సిమెంట్ పరిశ్రమ మైనింగ్‌కు సంబంధించిన వాహనాల రాకపోకలతో రైతుల పంటలు ధ్వంసమవుతున్నాయని సోమవారం అన్నదాతలు ఆందోళనకు దిగారు. సీపీఐ నాయకులు రామకృష్ణ, సూర్యనారాయణ, ఏఐటీయుసీ నాయకులతో కలిసి పలువురు రైతులు రామ్‌కో పరిశ్రమ మైనింగ్ రహదారిలో ధర్నా నిర్వహించారు. దీంతో మైనింగ్ ముడి సరుకు తరలిస్తున్న లారీలు, టిప్పర్లు రహదారిలో నిలిచిపోయాయి. ఎంతో కాలంగా వాహనాల రాకపోకలతో తీవ్రమైన దుమ్ము నెలకొని పంటలు పాడైపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత రామ్‌కో అధికారులతోపాటు స్థానిక ప్రభుత్వాధికారులకు తెలియజేసినా రైతుల దుస్థితిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 15 టన్నులు రావాల్సిన చీనీ పంట దిగుబడి రామ్‌కో వాహనాల దుమ్ము కారణంగా కేవలం ఒకటి, రెండు టన్నులు మాత్రమే వస్తుండడంతో లక్షలాది రూపాయల పెట్టుబడి నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. వాతావరణశాఖ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినా పంటలను పరిశీలించి వెళ్లిన అధికారులు ఏమాత్రం నష్టనివారణ చర్యలు చేపట్టలేదని రైతులు విమర్శించారు. రామ్‌కో పరిశ్రమ యాజమాన్యం రైతులకు ఎకరాకు రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించేంతవరకు ఆందోళన విరమించేదిలేదంటూ హెచ్చరించారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొనగా కొలిమిగుండ్ల పోలీసులు అక్కడికి చేరుకుని రైతులు, సీపీఐ నాయకులతో మాట్లాడారు. రామ్‌కో పరిశ్రమ అధికారులు అందుబాటులో లేనందున త్వరలోనే వారితో రైతులను మాట్లాడించే ప్రయత్నం చేస్తామని ఆందోళన విరమించాలని సూచించారు. దీంతో పోలీసులు విజ్ఞప్తి మేరకు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు మహేష్, రైతులు రాంమోహన్, రామకృష్ణ, చిన్న పెద్దయ్య, బాలపెద్దయ్య, జనసేన నాయకులు పెద్దయ్య, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారవేదికలో సమస్యలు వెల్లువ



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరిచందుకు చర్యలు తీసుకుంటామని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు ఏ భార్గవ్‌తేజ అన్నారు. సోమవారం మున్సిపల్ హాల్ నందు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనరు స్పందనలో వచ్చిన ఆర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు ధర్మపేట నివాసులైన ఈదన్న తమ వీధియందు నిరుపయోగంగ ఉన్న మరుగుదొడ్లను ఉపయోగకరంగా మారేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనరును కోరారు. ఆశోక్‌నగర్‌కు చెందిన రయిస్ అహమ్మద్ తమ వీధి యందు అరు నెలలుగా తాగునీటి సమస్య ఉందని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సంతోష్‌నగర్‌కు చెందిన మౌలా, ఇతరులు తమ వీధి యందు సరైన డ్రైనేజి వ్యవస్థ సిసిరోడ్డు లేనందున తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పరిష్కరించాలని కమిషనరును కోరారు. ఇందిరాగాంధీనగర్‌కు చెందిన అబ్దుల్ లతీఫ్ తమకు గతంలో టిడ్కో గృహాలు కేటాయించారని కానీ ఆది ఇంతవరకు హ్యాండ్ ఓవర్ చేయలేదని వీలైనంత త్వరగా తమకు అలాట్ చేయబడిన గృహం ఇప్పించాల్సిందిగా కమిషనరును కోరారు. ఈస్పందన కార్యక్రమంలో ఇంచార్జీ అసిస్టెంటు సిటి ప్లానర్ శశిలత, ఎస్‌ఈ వేణుగోపాల్, ఎంహెచ్‌ఓ విశ్వేశ్వర్‌రెడ్డి, ఇంచార్జీ సెక్రటరీ నాగరాజు, మేనేజరు చిన్నరాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.